నేరస్తులకు శిక్షపడడంలో బాధ్యతగా వ్యవహరించాలి

కోర్టు డ్యూటీ ఆఫీసర్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న సీపీ

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 22 : నేరస్తులకు శిక్షపడేలా కోర్టు కానిస్టేబుల్స్ బాధ్యతగా వ్యవహరించాలని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. శనివారం కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్ పరిధి కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీపీ పాల్గొని మాట్లాడారు. దోషులకు శిక్షపడేలా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలన్నారు. అనంతరం సీపీ లోక్ అదాలత్ కేసులో ప్రతిభ చూపిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఆదనపు డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచీ రాఘు వేంద్రరావు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సీసీఆర్‌బీసీ ఇన్‌స్పెక్టర్ సతీశ్, ఐటీసెల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌గౌడ్, సీసీ హరీశ్ ఉన్నారు. అలాగే రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధి మంచిర్యాల్ ట్రాఫిక్ పోలీస్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కే నాగరాజు ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా, ఆయన భార్య విజయ కుమారికి సీపీ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ కార్యాలయంలో రూ.7,84,762 భద్రత ఎక్స్‌గ్రేసియా చెక్కు అందజేశారు.

మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్‌పై అవగాహన ఉండాలి

పెద్దపల్లి, మార్చి22: మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ ప్రకారం స్త్రీ వైద్య నిపుణులు విధులు నిర్వర్తించాలని డీఎంహెచ్‌వో ప్రసన్నకుమారి సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్–1971పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ, జిల్లాలో 12 ఆసుపత్రులకు మాత్రమే అనుమతి ఉన్నదని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా గర్భస్థ శిశువు లింగ ఎంపిక చేసినా లేదా వారికి గర్భ స్రావం చేసినా చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారని హెచ్చరించారు. స్త్రీ వైద్య నిపుణులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయండి

కోల్‌సిటీ, మార్చి 22: అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ జే అరుణ శ్రీ ఆదేశించారు. శనివారం పురోగతిలో ఉన్న వివిధ అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. మల్కాపూర్ శివారులో పశు వధశాల భవన మరమ్మతులు త్వరగా పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. నగరపాలక సంస్థ ఈఈ రామన్, డీఈ షాబాజ్, తదితరులున్నారు.

కలెక్టర్‌కు వినతి

పెద్దపల్లి, మార్చి 22 : ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు అర్హులైన అగ్రవర్ణ కులాల్లోని పేద నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాస్ పథకంలో అవకాశం కల్పించాలని తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు. నాయకులు పులి ఇంద్రకరణ్ రెడ్డి, మాదిరెడ్డి రామచంద్రారెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

PLOT FOR SALE

★శ్రీశైలం హైవే ఫ్యూచర్ సిటీతో రియల్ బూమ్. 30 వేల ఎకరాలలో అత్యంత అభివృద్ధి చెందుతున్న 4th సిటీలో ప్లాట్లు కొనండి... మంచి రాబడి... 6 వేలకే 1 చ॥గజం. Cont: 8008091512.
NT-329885

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

NOTICE
N THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT PEDDAPALLI
O.S.NO. 64 OF 2025
Between:
Chittaveni Rajeshwari ...Plaintiff
AND
Godugu Lasma Yellu and others ...Defendants
To
1. Ambati Lasmamma, W/o. Komuraiah, Age: 92 years, (Def.No.6)
2. Godugu Lasmu Ellamma, W/o. Mallaiah, Age: 33 years, (Def. No.7) Both are R/o. Goureddypet, V/o. Peddapalli mandal & District.
Whereas, the plaintiff filed the above suit in O.S.No.64 / 2025 against you for partition and separate possession. The said suit is posted on 04-04-2025 for your appearance and written statement if any. Therefore, you are hereby ordered to appear in person or through Advocate on the above said date at 10-30Am in the forenoon to answer the claim if any. Otherwise the matter will be decided on merits.
//By Order of the Court//
NDH:04-04-2025
Sd/- D.V. RAMANA REDDY, Advocate
H.No. 1-2-34/B/A/C, Opp: LIC Office Lane
Pragathinagar, Peddapalli Cell: 9849271839

ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ పురాణం సారయ్య, S/o. గంగారామ్, వయస్సు: 38 సం॥, వృత్తి: వ్యాపారం, నివాసం: 10–90, తారకరామా కాలనీ, ఓదెల, పెద్దపల్లి, కుర్మపల్లి గ్రామము యందలి ఇల్లు నెంబరు 5–49/2 గ్రామకంఠంలోని ఇల్లు విస్తీర్ణము 242.00 చదరపు గజములు సరియగు 202.34 చ॥మీ గల స్థలములో (15) సం॥ల క్రితం నిర్మించబడిన 308.19 చ॥అడుగుల ఏ.సి. షీట్స్ కప్పు గల ఇల్లు మరియు 123.33 చదరపు అడుగుల ఏ.సి షీట్స్ కప్పు వరండా కలిగిన మొత్తం ఇంటి ప్లాను జతపరిచిన ప్రకారము హద్దులు : లో కల ఈ హద్దులు.
ఉత్తరం: సంతోష్ గారి ఖాళీ స్థలము
దక్షిణం: రోడ్డు
తూర్పు: 12 ఫీట్ల వెడల్పు గల రోడ్డు
పడమర: దానము చేసిన వారి ఖాళీ స్థలము
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3–7–852/1.వామిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ML పురం శాఖ (08901)
FCI క్రాస్ రోడ్స్, జ్యోతినగర్, NTPC, రామగుండం, జిల్లా: పెద్దపల్లి, టెలిఫోన్: 08728-272185.
ఇ-మెయిల్: ubin0808903@unionbankofindia.bank
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన.
రుణగ్రహీత: 1. శ్రీ పెంచికల రవీందర్, తండ్రి: మల్లయ్య, ఇం.నెం. 18–4–47/1, మారుతీ నగర్, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా–505 209, ఫోన్ నెం. 8305879999, సహ–దరఖాస్తుదారు: 2) శ్రీమతి పెంచికల రమ్య, భర్త: పెంచికల రవీందర్, ఇం.నెం. 18–4–47/1, మారుతీ నగర్, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా–505 209, ఫోన్ నెం. 9063046777, కో–ఆబ్లిగెంట్స్/హామీదారులు: 1) శ్రీ మడికొండ శంకర్, తండ్రి: మల్లయ్య, ఇం.నెం. 18–4–69, సాగర వీధి, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా–505 209, ఫోన్ నెం. 9849108725, 2) శ్రీ నీలపు అనిరిబాబు, తండ్రి: కుర్మయ్య, డి.నెం. డి–892, హనుమాన్ నగర్, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా–505 209, ఫోన్ నెం. 9032741956 వారి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ML పురం శాఖకు బకాయి రూ. 14,32,619.11 ప్లస్ వడ్డీ మరియు చార్జీలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ML పురం శాఖ రామగుండం (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి ''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే'' ప్రాతిపదికన 11-04-2025న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.
రిజర్వు ధర : రూ. 59,00,000/-; బయానా : రూ.5,90,000/-; బిడ్ పెంపుదల: రూ.60,000/-
స్థిరాస్తి వివరణ
ఎల్కలపల్లి గేట్, లక్ష్మీపురం లొకాలిటీ, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ వద్ద గల, సర్వే నెం. 121/బిలో ఆర్‌సిసి రూఫ్ ఇం.నెం. 21–4–174/1, విస్తీర్ణం 1210.00 చ.గజాలు. రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 2202/2012, డాక్యుమెంట్ తేది: 17–04–2012. ప్రదేశం మరియు సరిహద్దులు: తూర్పు: పెంచికల రమ్య ఖాళీ ప్లాట్, పడమర: ఇ.పి. గేట్ నుండి ఎలకలపల్లి రోడ్, ఉత్తరం: 15 అ.వెడల్పు స్వంత దారి, దక్షిణం: మెట్టు అప్పిరెడ్డి ఖాళీ ప్రదేశం. అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx లేదా ఆన్‌లైన్ ఇ–వేలం పోర్టల్ https://baanknet.comలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.
ప్రదేశం: కరీంనగర్ అధీకృత అధికారి,
తేది: 17-03-2025 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

ధర్మారం : కొత్తూరులో నేలవాలిన మక్క

పెద్దపల్లి రూరల్: వరి పొలాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

జూలపల్లి : నేలవాలిన మక్క చేను చూపిస్తున్న రైతు డీ పోశాలుయాదవ్

అకాల వర్షం.. అపార నష్టం

- రైతులను నిలువునా ముంచిన వడగళ్ల వాన
- జిల్లా వ్యాప్తంగా 1500 ఎకరాల్లో వరి, 1000 ఎకరాల్లో మక్కకు నష్టం

పెద్దపల్లి, మార్చి 22, (నమస్తే తెలంగాణ) : జిల్లాలో శుక్రవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు కురిసిన అకాల వర్షం అపార నష్టాన్ని మిగిల్చింది. వడగళ్ల వానతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. నిన్న మొన్నటి వరకు సాగు నీరందక పొలాలను తడిపే దారిలేక తండ్లాడి తడి పెట్టించుకొని కనుపాపలా పంటను కా పాడుకుంటుం టే.. వడగళ్ల రూపంలో కురిసన వర్షం అన్నదాతను ఆందోళనకు గురి చేసింది. పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, ధర్మారం, మంథని, రామగిరి, ఎలిగేడు, కాల్వశ్రీరాంపూర్ మండలాల్లో వరి, మక్కజొన్న పంటలు నేలకొరిగాయి. మామిడి పూత కాత సైతం రాలింది. జిల్లా వ్యాప్తంగా పెద్దపల్లి, సుల్తానాబాద్ మండలాల్లోని 11 గ్రామాల్లో 1514 ఎకరాల్లో వరి పంటకు నష్టం జరిగింది. దీంతో 1035 మంది రైతలకు నష్టం వాటిల్లింది. అదే విధంగా జిల్లాలోని శ్రీరాంపూర్, సుల్తానాబాద్, జూలపల్లి, ధర్మారం, పెద్దపల్లి, ఎలిగేడు మండలాల్లోని 28 గ్రామాల్లో 1084 ఎకరాల్లో మక్క పంటకు నష్టం జరిగింది. దీంతో మక్క సాగు చేస్తున్న 828 మంది రైతులకు నష్టం వాటిల్లింది. అదే విధంగా 20 గ్రామాల్లో 30 ఎకరాల్లో కూరగాయల పంటలకు నష్టం వాటిల్లిందని జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్దపెద్ద రాళ్లతో కూడిన వర్షం పడడంతో రైతులు నష్టపోయారు. పెద్దపల్లి మండలంలో హనుమంతుని పేటలో రాళ్ల వానతో వరి పంట పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. ధర్మారం మండలం కొత్తూరులో కూడా భారీగా మొక్క జొన్న పంట నేలకొరిగింది. కొత్తూరు, కటికనపల్లి, బొమ్మరెడ్డిపల్లిలో వర్షానికి మక్క జొన్న పంట నేలకొరిగింది. గతంలో ఎన్నడూ ఇలాంటి కష్టాలు చూడలేదని, అకాల వర్షానికి పంట నాశనమైందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని, పంట నష్టరిహారాన్ని అందించాలని రైతులు కోరుతున్నారు.

సుల్తానాబాద్‌రూరల్: మృత్యువాత పడ్డ గొర్రెలు

కొత్తూరులో నేలవాలిన మక్కజొన్న

ధర్మారం, మార్చి 22 : మండలంలో 51.2 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లుగా మండల సహాయ గణాంక అధికారి బాలికృష్ణ వెల్లడించారు. కాగా, అకాల వర్షంతో కొత్తూరు గ్రామంలో అన్నదాతలకు నష్టం వాటిల్లింది. ఈగ్రామంలో యాసంగి సీజన్‌లో సాగు చేసిన సుమారు 10 ఎకరాలలో మొక్కజొన్న (మక్క) పంటలకు నష్టం జరిగింది. నష్టం పోయిన వివరాలను రైతుల వారీగా కటికెన పల్లి రైతువేదిక క్లస్టర్ ఏఈవో సతీశ్ సేకరించారు.

పెద్దపల్లి రూరల్, మార్చి 22: మండలంలోని హన్మంతునిపేట, రాంపల్లి, భోజన్నపేట, ముత్తారం ధర్మాబాద్, భోజన్నపేట, చీకురాయి, పెద్దబొంకూర్ గ్రామాల్లో కురిసిన అకాల వడగండ్ల వాన రైతులను అతలాకుతలం చేసింది. సుమారు గంట పాటు కురిసిన వడగండ్ల వానవల్ల మండలంలో 1300 ఎకరాల్లో వరి 291 ఎకరాల్లో మక్కజొన్న పంటలు నేలమట్టం మైంది.

జూలపల్లి, మార్చి 22 : మండల వ్యాప్తంగా దంచి కొట్టిన రాళ్ల వాన పంటల్ని పొట్టన పెట్టుకున్నది. ఈ క్రమంలో ఏవో ప్రత్యూష, ఏఈవోలు శ్రీవాణి, కిరణ్మయి, రాఖేశ్ రైతులతో కలిసి దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొత్తం 399 ఎకరాల్లో మక్క పంట నష్టపోయినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. దాదాపు 26 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఏఎస్‌వో ప్రకాశ్‌రెడ్డి వెల్లడించారు.

ఎలిగేడు : పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

ఓదెల, మార్చి 22 : కొలనూర్‌లో శుక్రవారం రాత్రి వీచిన గాలి దూమారానికి వరి పంట నేలవాలింది. దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంటకు నష్టం వాటిల్లినట్లు రైతు కొల్లూరి మధునయ్యతో పాటు పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు.

వర్షానికి షెడ్డు కూలి 20 గొర్రెలు మృతి..

సుల్తానాబాద్‌రూరల్, మార్చి22 : అకాల వర్షానికి మండలంలోని భూపతిపూర్‌కు చెందిన సంబ లచ్చయ్య గొర్రెల కోసం వేసిన షెడ్డు 20 గొర్రెలు మృతి చెందాయి. మరో 15 గొర్రెలకు గాయాలయ్యాయి. అక్కడే పడుకున్న లచ్చయ్య ఈ ప్రమాదం నుంచి బయటపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు కుండల రాజు, బక్కయ్య, కొమురయ్య, రాజ్‌కుమార్‌తో పాటు పలువురు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను చేపట్టారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో పంటలు నేలమట్టమయ్యాయి.

మంథని/ధర్మారం: పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

ధర్మారం,మార్చి22: విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని బీఆర్ఎస్వీ అసెంబ్లీ ముట్టడికి పిలుపును ఇచ్చిన నేపథ్యంలో శనివారం మండలంలో పలువురు బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. అసెంబ్లీ నడుస్తున్న క్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు ముట్టడిస్తారనే సమాచారంతో మండల కేంద్రంలో బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు దేవి వంశీక్రిష్ణ, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండలాధ్యక్షుడు దేవి నళినీకాంత్, యూత్ నాయకుడు చిదుగు సంపత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తు కింద విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వ దుశ్చర్యలను ఖండించారు.

మంథని, మార్చి 22 : బీఆర్ఎస్ యూత్ నాయకులను పోలీసులు శనివారం ఉదయం ముందస్తుగా అరెస్టు చేశారు. బీఆర్ఎస్వీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి నాయకులు వెళ్లకుండా ఉండేందుకు పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయిన నాయకులు మాట్లాడుతూ, ప్రశ్నించేవారిని అడ్డుకోవడమే ఇందిరమ్మ పాలనా..?అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం తెలియదు కాని, ఇలా ముందస్తు అరెస్టులు చేస్తారా అని మండిపడ్డారు. అక్రమ అరెస్టులే ఎజెండగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అరెస్టు అయిన వారు బీఆర్ఎస్వీ నాయకులు గొబ్బురి వంశీ, కొవ్వూరి శ్రీకర్, ఆసీఫ్ ఉన్నారు.

ప్రజాపాలన పేరుతో ముందస్తు అరెస్టులెందుకు

పెద్దపల్లి టౌన్, మార్చి 22: ప్రజాపాలన పేరుతో కార్మికులను ముందస్తు అరెస్టులు ఎందుకు చేస్తున్నారని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన ఎదుట రాజీవ్‌రహదారిపైన అరుస్టులకు వ్యతిరేకంగా నిరసన చేశారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడారు. ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హమీలు అమలు చేయాలని కోరుతూ ఇందిరా పార్కు, హైదరాబాద్‌లో చేస్తున్న ధర్నాకు వెళ్తున్న కార్మికులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. లేకుంటే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. నాయకులు బడుగు శ్రీనివాస్, బొంకూరి సాగర్, పల్లే స్వప్న, చిలుక రాజేశ్, మారుపాక రాజేశ్వరి, తదితరులు ఉన్నారు.

ఇదేనా ప్రజాపాలన?

- నాడు నీతులు మాట్లాడి.. నేడు గొంతు నొక్కడమా
- ఐఎఫ్‌టీయూ అధ్యక్షుడు విశ్వనాథ్

కోల్‌సిటీ, మార్చి 22: రాష్ట్రంలో ప్రజా పాలన అటకెక్కిందనీ, నాడు నీతులు మాట్లాడిన ముఖ్యమంత్రి నేడు అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతుకలను నొక్కడం విచారకరమని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కే విశ్వనాథ్, ఆరెల్లి కృష్ణ దుయ్యబట్టారు. గోదావరిఖని తిలక్‌నగర్‌లో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. శాసన సభ సమావేశాల సందర్భంగా ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీల నేతలను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేయడంను ఖండించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేయడం తప్పా అని ప్రశ్నించారు. అక్రమంగా అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు కందగట్ల సురేందర్, నాయకులు కే భాస్కర్‌రెడ్డి, లింగయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

'ప్రజాపాలన' పేరుతో డబుల్ గేమ్ ఆడుతున్న ప్రభుత్వం

సుల్తానాబాద్, మార్చి 22 : ప్రజాపాలన పేరుతో పర్మిషన్ ఇస్తూ, మరో పక్క దొంగ చాటున అరెస్టు చేసి పోరాటాన్ని అపాలని కుచ్చిత బుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం డబుల్ గేమ్ ఆడుతుందనీ పెద్దపల్లి జిల్లా సీఐటీయూ కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు అన్నారు. వివిధ రంగాల కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆందోళనలు చేస్తున్న కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం సుల్తానాబాద్‌లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, నాయకులు మాతంగి రాజమల్లు, నొండ్ల బ్రహ్మాచారి, పూసాల సంపత్, బండారి స్వామి, మొండయ్య, బండారి తిరుపతి, వీరగోని కిరణ్, సతీష్, శ్రీనివాస్, పర్వతాలు, నారాయణ, లక్ష్మీరాజం తదితరులున్నారు.

సింగరేణిలో విద్యవైద్యాన్ని మెరుగుపరుచాలి

గోదావరిఖని, మార్చి 22: సింగరేణిలో విద్యవైద్యాన్ని పూర్తిస్థాయిలో మెరుగు పరుచాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి పేర్కొన్నారు. శనివారం జీడీకే 1,3,సీఎస్పీ1లో కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్న రాజారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. సింగరేణి స్కూల్స్‌ను ఆధునీకరిస్తామని, సీబీఎస్ సిలబస్ ప్రవేశపెడుతామని చెప్పి ఇప్పటివరకు అమలు పరుచలేదన్నారు. యూనియన్ నాయకులు రాజమౌళి, తోట నరహరిరావు, సిహెచ్ వేణుగోపాల్‌రెడ్డి, దాసరి సురేశ్, కృష్ణారెడ్డి, రమేశ్, సత్యనారాయణ ఉన్నారు.

ఎన్టీపీసీలో నీటి దినోత్సవం

జ్యోతినగర్, మార్చి 22: ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకోని ఎన్టీపీసీ యాజమాన్యం శనివారం స్థానిక ఎన్టీపీసీ ఈడీసీ మిలినీయం హల్‌లో అవగాహన వేడుకలు చేపట్టింది. ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సమంత ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించి నీటీ పొదుపుపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి వక్తగా పాల్గొన్న పర్యావరణ పరిరక్షణ శిక్షణ, ఈపీటీఆర్ఐ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త, సాంకేతిక సలహాదారు డాక్టర్ ఎన్ రవీందర్ నీటి ప్రాముఖ్యత, సంరక్షణపై అవగాహన కల్పించారు.

ముగిసిన మహాపాదయాత్ర

పెద్దపల్లి, మార్చి 22(నమస్తే తెలంగాణ): 'గోదావరి తల్లి కన్నీటి గోస' మహాపాదయాత్ర ఈ నెల 17న ఉదయం 10 గంటలకు రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని గోదావరి తీరం నుంచి ప్రారంభమైంది. మధ్యాహ్నం పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లో లంచ్ పూర్తి చేసుకొని రాత్రి 9 గంటల ప్రాంతంలో పెద్దపల్లి శివారులోని బంధంపల్లి స్వరూప గార్డెన్‌కు చేరుకుంది. రాత్రి అక్కడే బస చేసి, రెండో రోజు మంగళవారం ఉదయం 8 గంటలకు పాదయాత్ర ప్రారంభమై సుల్తాన్‌బాద్‌లో మధ్యాహ్నం తర్వాత బస చేసి, రాత్రి 10 గంటల ప్రాంతంలో కరీంనగర్‌కు చేరుకుంది. రాత్రి అక్కడే బస చేసి, మూడో రోజు బుధవారం ఉదయం 9గం.లకు తిరిగి ప్రారంభించి, మధ్యాహ్నం తర్వాత కొత్తపల్లికి చేరుకొని అక్కడ బస చేసి, తిరిగి ప్రారంభమై రాత్రికి బెజ్జంకి కి చేరుకొని అక్కడ బస చేశారు. తిరిగి నాలుగో రోజు గురువారం బెజ్జంకి నుంచి ప్రారంభమై సిద్దిపేట జిల్లా ఇబ్రహీంనగర్‌లో మధ్యాహ్నం బస చేసి, రాత్రికి సిద్దిపేట రెడ్డి సంక్షేమ భవన్‌కు చేరుకుంది. రాత్రి అక్కడే బస చేసి ఐదో రోజు శుక్రవారం ఉదయం కొమురెల్లిలోని హోటల్–1కు చేరుకొని మధ్యాహ్నం అక్కడ బస చేసి, రాత్రికి కొడగండ్లలో రాత్రి బస చేశారు. శనివారం ఉదయం ప్రజ్ఞాపూర్ మీదుగా ఎరవెళ్లికి చేరుకున్నారు. మధ్యాహ్నం అక్కడ భోజనం చేసి, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌ను కలిశారు.

పాదయాత్ర చేసింది వీరే..

రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని గోదావరి తీరంలో ఈ నెల 17న ప్రారంభమైన గోదావరి కన్నీటి గోస మహాపాదయాత్రలో పెద్దఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆరు రోజుల పాటు సాగిన ఈ మహాపాదయాత్రలో రామగుండం, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లోని దాదాపుగా 200 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొన్నారు. ప్రధానంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ వెంట బొడ్డు రవీందర్, ఉప్పు రాజ్‌కుమార్, ముద్దసాని సంధ్యారెడ్డి, గుర్రం పద్మ, కల్వచర్ల కృష్ణవేణి, పెంట రాజేశ్, పాముకుంట్ల భా